

## మిమ్మల్ని మీ నాయకులను తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉంది

- వైకాపా ఎస్సీ సెల్ నాయకులు

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 22 మంగళవారం సంపుటి : 29 సంచిక : 167

# వైసీపీ లో దుమారం రేపిన గిద్దలూరు సమావేశం

- ఎంపీటీసీ నాపై ఆరోపణలు చేస్తుంటే సీనియర్లు మౌనం పై అన్నా రాంబాబు అసహనం
- మార్కాపురం నుంచే పోటీ
- జగన్ ఆదేశిస్తే గిద్దలూరు నుంచైనా రెఢీ
- పార్టీ ద్రోహులపై ఫైర్



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కన్వీనర్, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు వైఎస్ఆర్సిపి లోని సీనియర్ నాయకుల పై అసహనం వ్యక్తం చేశారు. సోమవారం గిద్దలూరు లో జరిగిన పార్టీ కార్యక్రమంలో బేస్తవారిపేట మండల ఎంపిటిసి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తుంటే ఏఒక్కరు దాన్ని ఖండించక పోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన గురించి అందరికీ తెలుసు అని, ఒకరిద్దరూ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తుంటే ఎందుకు స్పందించలేదు అంటూ మండిపడ్డారు. ఎంపీటీసీ చేసిన ఆరోపణలపై ఆయన క్లారిటీ ఇచ్చి ఆ కేసులు ఎందుకు ఎలా పెట్టారో పోలీస్ స్టేషన్ రికార్డులు పరిశీలించవచ్చు అన్నారు. ప్రతిపక్ష నాయకుల పైనే కక్ష సాధింపు ఆలోచన చేయని తాను స్వంత పార్టీ కార్యకర్తలపై ఎలా కక్ష సాధింపుకు దిగుతానంటూ ఎదురు ప్రశ్నించారు. తాను తిరిగి గిద్దలూరు నుంచి పోటీ చేస్తానేమోనని భయపడుతూ కొందరు ఇలాంటి డ్రామాలాడుతున్నారని, పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆదేశిస్తే గిద్దలూరు నుంచైనా పోటీకి సిద్ధమని స్పష్టం చేశారు. అయితే తాగు ముమ్మాటికి మార్కాపురం నుండి పోటీ చేస్తానంటూ కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఒక్కరి వద్ద కూడా డబ్బులు తీసుకోకుండా పదవులు కట్టబెట్టా. 2లో

### విద్యుత్ సమస్యల పరిష్కారమే

# కూటమి ప్రభుత్వం ధ్యేయం



- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అగ్ని న్యూస్,ఒంగోలు (జులై 21): విద్యుత్ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నగర పరిధిలోని వెంకటేశ్వర కాలనీ నందు 4.50 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమం,ఒంగోలు నగరంలోని మంగమూరు రోడ్డు జంక్షన్ నందు 11 కోట్లతో నిర్మించునున్న వివిధ విద్యుత్ పనులకు భూమిపూజ, ఒంగోలు నగరంలోని భాగ్యనగర్ నందు 4.50 కోట్లతో నూతనంగా నిర్మించునున్న 2లో

## జిల్లాలో ఇంటి పన్ను వసూళ్లు

## గోల్ మాల్ పై చర్యలు ఎక్కడ ?

- పర్యవేక్షణ లోపం తో సిబ్బంది చేతివాటం
- కలెక్టర్ చర్యలు తీసుకోవాలి
- జిల్లా సర్పంచ్ ల సంఘం నాయకులు వీరభద్రాచారి డిమాండ్



అగ్ని న్యూస్,ఒంగోలు (జులై 21): జిల్లాలోని గ్రామ పంచాయతీ లలో మార్చి కి ముగిసిన ఇంటి పన్ను,ఇతరత్రా పన్నులు వసూలు చేసి లక్షలాది రూపాయలు జమ చేయకుండానే,పాలనకు చెందిన పంచాయతీ రికార్డులు అప్ప చెప్పకుండానే, కనీసం గ్రామ సర్పంచ్ అనుమతులు లేకుండా నే ఇటీవల కార్యదర్శి, సచివాలయం సిబ్బంది బదిలీలు పేరుతో బదిలీ చేసి వారిని రిలీవ్ చేసిన పంచాయతీ అధికారుల తీరు బాధ్యత రాహిత్యం అని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జి.వీరభద్రాచారి విమర్శించారు. సోమవారం కార్యాలయంలో లో విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పంచాయతీలో పన్నుల గోల్ మాల్ జరిగిందని, వాటాలు అందుకొని 2లో

# మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం



- ప్రజా సమస్యల పరిష్కార దిశగా కూటమి పాలన
- వైసీపీ నాయకులకు ప్రశ్నించే అర్హత లేదు
- సు పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

అగ్ని న్యూస్,గిద్దలూరు (జులై 21): ఎన్డీయే కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చెప్పిన ప్రతీ హామీని నెరవేర్చి చూపించే చేతల ప్రభుత్వమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు.సు పరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం  గిద్దలూరు మండలంలోని ఆదిమూర్తిపల్లె, ఉయ్యాలవాడ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. మహిళలతో మాట్లాడి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో పలు సమస్యలను ఎమ్మెల్యే కు తెలియ చేయగా వాటిని తక్షణమే పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు.. ఉయ్యాలవాడ గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు రాష్ట్రంలో అరాచకం సృష్టించటం తప్ప, చేసిందేమి లేదని, బటన్ నొక్కటం తప్ప,తట్ట మట్టి పోసి ఒక గుంతను అయినా పూడ్చారా అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను నయవంచన చేశారన్నారు. వైసీపీ పాలకులకు ప్రశ్నించే అర్హత లేదని, గత ఐదేళ్లలో వారు చేసిన అరాచకానికి ప్రజలు గడిచిన ఎన్నికల్లో బుద్ది చెప్పిన వారిలో మార్పు రాలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు విట్టా రాజా రమేష్, మాజీ సర్పంచ్ చెన్నబోయిన రామకృష్ణ, 2లో

## మిమ్మల్ని మీ నాయకులను తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉంది

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జులై 21): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య కొన్ని దశాబ్దాలుగా టిడిపికి ఉపయోగపడుతున్నారే కానీ మాదిగ జాతికి ఎప్పుడు ఏమి చేయలేదని వైకాపా ఎస్సీ నాయకులు విమర్శించారు. సోమవారం పట్టణంలోని వైకాపా పార్టీ కార్యాలయంలో ఎస్సీ నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీలు శుభ్రంగా ఉండరని,చదువు కోరు అని నీచంగా మాట్లాడి జాతిలో పుట్టి జాతిని అవమానించిన వర్ల రామయ్య గురించి మా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతుంటే మీకు బాధ కలుగుతుందా అని ప్రశ్నించారు. వై.పాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల అబ్రహం తన స్థాయిని మరిచి మా ఎమ్మెల్యే పై అవాకులు చవాకులు పేలుస్తూ మాట్లాడితే... వైకాపా ఎస్సీ నాయకులు ఈ సారి చూస్తూ ఊరుకోమని తెలియజేశారు ... నియోజకవర్గ ఎస్సీలు తాటిపర్తి చంద్రశేఖర్ తో ఉన్నారని... ఆయన మీద అనవసరంగా నోరు పారేసుకుంటే ఎస్సీ లు మిమ్మల్ని మీ నాయకులను తరిమి కొట్టే రోజు దగ్గరలోనే ఉందని వైకాపా ఎస్సీ నాయకులు ఈ సందర్భంగా ఆయన ను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైకాపా స్టేట్ ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ లింగంగుంట్ల రాములు, జిల్లా కార్యాచరణ కమిటీ మెంబర్ ప్రసాద్, పుల్లలచెరువు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం గుంట్ల ప్రసాద్, వైపాలెం మండల సేవాదళ్ అధ్యక్షులు తూమాటి రాంబాబు, తూమాటి చెన్నకేశవులు,గురిజేపల్లి సర్పంచ్ పల్లె పోగు. ఫిలిప్, వైఎస్ఆర్సిపి నాయకుడు ముటుకూరి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

విట్టా ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు మండ్ల శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్,సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, సర్పంచులు కడియం శేషగిరి, కర్నాటి రామసుబ్బారెడ్డి, ఆవుల రాజగోపాల్, సొసైటీ బ్యాంకుడైరెక్టర్లు బద్రి గోపాల్ రెడ్డి, ఎస్. ప్రతాప్ రెడ్డి, మండల నాయకులు నంది శ్రీను, దప్పిలి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచులు బోధనబోయిన గోపాలకృష్ణ, మందగిరి రంగస్వామి, రామలింగస్వామి, మండల ప్రధాన కార్యదర్శి కొండూరి నరసింహులు, ఎస్సి నాయకులు దాసరి విజయరాజు, మండల, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంటి పన్ను వసూళ్లు గోల్ మాల్ పై చర్యలు ఎక్కడ ?

మొదటి పేజి తరువాయి

మండల, జిల్లా అధికారులు అవినీతిని ప్రోత్సహిస్తున్నారని వీరభద్రాచారి మండిపడ్డారు. కలెక్టర్ తక్షణమే ప్రత్యేక అధికారులను నియమించి గ్రామాల్లో వసూలైన ఇంటి పన్ను ఇతర పన్నుల వసూళ్లు పై విచారణ జరిపి, తగు చర్యలు ద్వారా ప్రజాధనాన్ని కాపాడాలని కోరారు. కార్యదర్శులు బదిలీల లో కూడా అనేక అవకతవకలు జరిగాయని, ఇప్పటికీ బేరసారాలతో జిల్లా కార్యాలయం తీరిక లేకుండా ఉందన్నారు. రికార్డులు సర్పంచ్ సమక్షంలో అప్ప చెప్పకుండా రిలీవ్ చేసిన యెడల ఆర్థిక అవకతవకలకు అధికారులే బాధ్యత వహించాలని వీరభద్రాచారి డిమాండ్ చేశారు.

పంతులు
మెన్స్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## వైసీపీ లో దుమారం రేపిన గిద్దలూరు సమావేశం

మొదటి పేజి తరువాయి ....

ఆ మాత్రం ఏంటో తెలియదా తానంటే అని గిద్దలూరు నాయకులను, కార్యకర్తలను ప్రశ్నించారు. కొందరు మార్కాపురంలో టిడిపి, అక్కడ వైసిపి అంటున్నారని మరికొందరు ఇంకోరకంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఇంటి దొంగల పైన విరుచుకుపడ్డారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఎలా ఆదేశిస్తే అక్కడ నుంచి పోటీ చేస్తా అని,తప్పుడు మార్గాల ద్వారా పెత్తనం చెలాయించే మనస్తత్వం కాదని స్పష్టం చేశారు. ఉడుత చప్పుల్లకు భయపడే రకం అన్నా రాంబాబు కాదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని, పార్టీలోని తన వ్యతిరేకులుగా ఉన్న వారికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

మొదటి పేజి తరువాయి ....

సబ్ స్టేషన్ కు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమం భూమిపూజలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, ఎమ్మెల్యే బిన్ విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.ప్రారంభోత్సవం, శంకుస్థాపన అనంతరం మీడియాతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాతో ఒంగోలు నగర పరిధిలో ఇకపై అర్ధాంతరంగా పవర్ ట్రిప్ కావడం, లోవోల్టేజ్ కారణంగా ప్రజలు నష్టపోయే పరిస్థితులు తలెత్తవని అన్నారు. అనంతరం దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ సబ్ స్టేషన్ పూర్తయితే సమీపంలో ఉన్న ప్రాంతాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని చెప్పారు. నగర పరిధిలోని గ్రామాలకునిరవధిక విద్యుత్ సరఫరా లభిస్తుందని, ఇది ప్రజలకు, రైతులకు ఎంతగానో ఉపయోగమని పేర్కొన్నారు. అలాగే కేవలం రైతులకు మాత్రమే కాకుండా,భవిష్యత్తులో పారిశ్రామిక అభివృద్ధికికీలకమైన మౌలిక సదుపాయంగా మారుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారీయా శాసనసభ్యులు బిన్ విజయ్ కుమార్, ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, ఎస్ ఈ కట్టా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయాన్ని సందర్శించిన బీజేపీ నాయకులు




అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై21): కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్దారవీడు మండలం రాజంపల్లి పంచాయతీలో నెలకొల్పిన కేంద్రీయ విద్యాలయాన్ని: సోమవారం బీజేపీ నాయకులు సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మార్కాపురం బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నో కోట్ల రూపాయల కేటాయించి మన ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నటువంటి సంస్థకు, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



## పి 4 లో భాగంగా ముగ్గురు అనాథ పిల్లలను దత్తత తీసుకున్న యం ఈ ఓ ఆంజనేయులు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(జులై 21): మండలంలోని కెజిబివి పాఠశాలలో చదువుతున్న 3 విద్యార్థినులను, యం ఈ ఓ ఆంజనేయులు దత్తత తీసుకుని ఆదర్శంగా నిలిచారు. కేజీబీవీ యర్రగొండపాలెం నందు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అనాధలైన చిన్నారులకు విద్యావ్యవస్థ కుంటుపడకుండా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికీ , తల్లి దండ్రులు లేరని , ఎవరూ చూసే వారు లేరని మానసిక క్షోభకు గురి కాకుండా మేమున్నామని భరోసా యివ్వటమే పి4 కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమనీ తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తోటి పిల్లలతో పోల్చుకుని బాధపడకూడదని , బాగా చదువుకుని అన్నింటా ఉత్తమ ఫలితాలు సాధిస్తే పాఠశాలతో పాటు ఈ ప్రపంచమే మీ కుటుంబం గా మారుతుందనీ , మీకు అందివచ్చిన ప్రతీ అవకాశాన్నీ విజయంగా మలచుకోవాలనీ పిలుపు నిచ్చారు.మనం చేసే చిన్ని సహాయం ఆ చిన్నారులకు ఎంతో ఆత్మస్థైర్యాన్నిస్తుందనీ , ప్రతీ ఒక్కరూ ఉన్నతంగా ఆలోచించి ఉన్నంతలో సహాయం చేస్తూ సేవా భావం పెంపొందించు కోవాలనీ , అందరికీ ఆదర్శంగా వుండాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమ అధ్యక్షురాలు కెజీబీవీ ప్రిన్సిపాల్ తిరుమలదేవి మాట్లాడుతూ ప్రార్థించే పెదవులకన్నా సేవలు చేసే చేతులు మిన్న అన్న మదర్ థెరీసా మాటలు స్ఫూర్తితో మన యంఇఓ ఆంజనేయులు ప్రతీ సంవత్సరం కూడా ఇలా చిన్నారులకు చేయూత నిస్తుంటారనీ , మన పాఠశాలలోనే చిన్నారులకు పుట్టినరోజు వేడుకలు కూడా నిర్వహించారనీ, బహుమతులు అందజేశారనీ గుర్తుచేసుకుని ధన్యవాదాలు తెలిపారు.సోమవారం కూడా 3 చిన్నారులను గంగుపల్లి కి చెందిన వి హరిణి నీ,వై పాలెం కు చెందిన జి.తేజస్విని నీ,పాలుట్ల కు చెందిన జే.శివ రంజని బాయి నీదత్తత తీసుకోవటం హర్షణీయమనీ, అందరికీ ఆదర్శమనీ కొనియాడారు.అనంతరం 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో యంఇఓ తో పాటు కెజీబీవీ సిబ్బంది , తిరుమల దేవి,సునంద , గురవమ్మ, స్వాతి సక్కుబాయి విద్యార్ధినీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన వీఆర్ఓ,వీఆర్ఏల సంఘం సభ్యులు



అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై21): మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని సోమవారం రాష్ట్ర విఆర్ఏల సంఘం ప్రధాన కార్యదర్శి ఓర్సు ఆంజనేయులు, వీఆర్వోల సంఘం మండల నాయకులు సూర ఈశ్వర్ రెడ్డి ల అధ్యక్షతన ఎమ్మెల్యే ను సు పరిపాలలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో ఘనంగా సత్కరించడం జరిగినది. అదే విధంగా రాష్ట్రం లో వీఆర్వో లు వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఒక రెఫరెండం ఇవ్వడం జరిగింది వీఆర్ఏల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకొని వెళ్లి మాకు న్యాయం చేయాలని రాష్ట్ర వీఆర్ఏ అసోసియేషన్ తరపున కోరడమైనది. తమ సమస్యలను ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించడం జరిగినది.త్వరలో మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం అయినది. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో గిద్దలూరు మండలం అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసులు, శంకుల అల్లూరయ్య,విక్టర్ హిమంబి, సి హెచ్ సాగర్,పాములేటి మాబు, దుర్గా జ్యోతి, భూలక్ష్మి వీఆర్ఏలు పాల్గొనడం జరిగింది.

## ఆనారోగ్యంతో బాధపడే వారికి ఆపన్నహస్తం సి యం సహాయ నిధి




అగ్ని న్యూస్,గిద్దలూరు (జులై 21): ఆనారోగ్యంతో బాధపడే వారికి సి యం సహాయ నిధి ఆపన్నహస్తం అని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు.గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం ఉదయం నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 51 మందికీ మంజూరు అయిన, రూ,30,35,797-00 ల ( అక్షరాల ముప్పై లక్షల, ముప్పై ఐదు వేల, ఏడు వందల తొంబై ఏడు రూపాయలు) ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తుతం పట్టణాల్లో ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందచేస్తున్నా మన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్ధిక ఇబ్బందంలు ఎదుర్కొను చున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆరవ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె




అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై21):రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని చేస్తున్న రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె ఆరవ రోజుకు కొనసాగింది. మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ చేసి అనంతరం మానవహారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో చెత్త నిలిచిపోయిందని దుర్వాసన కొడుతున్న ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మికుల పట్ల వివక్ష చూపుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడుతున్న పారిశుధ్యం పైన ప్రజల పట్ల చిన్నచూపుతో ఉందని అన్నారు.సమస్య పరిష్కరించకపోతే సమ్మెను ఇంకా ఉధృతంగా కొనసాగిస్తామని అన్నారు. మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం మురళి, కార్యదర్శి డి రంగయ్య, ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు పి మస్తాన్ రెడ్డి, కమిటీ సభ్యులు కె బాలయ్య పి రవికుమార్ , సుబ్బమ్మ, చెన్నమ్మ, పి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీఓ.36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలి




అగ్నిన్యూస్,మార్కాపురం(జులై21):జీవో నంబర్ 36ను తక్షణమే అమలు చేసి మున్సిపల్ ఇంజినీరింగ్,కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా శిబిరం నందు తొమ్మిదవ రోజు మూతికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ కేటగిరీల నిర్ణయంలో జరిగిన పొరపాట్లను జీఓ ఎంఎస్ నెం.11 ద్వారా సరిదిద్దాలని కోరారు. షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులందరికీ అమలు చేయాలన్నారు. సమ్మెకాలపు ఒప్పందాల్లో భాగంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్ గ్రేషియో పెంచాలన్నారు. వయోపరిమితి 62 ఏళ్లకు పెంపు, గ్రాట్యూటీ చెల్లించాలని చెప్పారు. ఎన్ఎంఆర్, బదిలీ, కోవిడ్, క్లాబ్ డ్రైవర్లకు జీఓ 36 ప్రకారం జీతాలు చెల్లించాలని కోరారు. కారుణ్య నియామకాలు, చట్టబద్ధమైన సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సుబ్బరాయుడు, హరికృష్ణ, ఏ రమణ, ఎం శ్రీను, హిమాంస, పి సలాం ఖాన్, కనకయ్య, చిన్నరాయుడు, నాసరయ్య వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సీనియర్ రిపోర్టర్ కు మాతృవియోగం



అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై21): సీనియర్ రిపోర్టర్ సర్దార్ కు మాతృవియోగం జరిగింది. యర్రగొండపాలెం పెన్ పవర్ ఆర్ సి ఇంచార్జ్ సీనియర్ రిపోర్టర్ సయ్యద్ షాబీర్ భాష మాతృమూర్తి సయ్యద్ ఫాతిమా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, మండల కన్వీనర్ ఏ కుల ముసలారెడ్డి రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, సర్పంచ్ రామావత్ అరుణబాయి లతో పాటు ప్రముఖ వైద్యులు డాక్టర్ మన్నే రవీంద్ర, షేక్ జిలాని, చేకూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## కరుణించిన వరుణుడు..



### రైతులను మోసం చేస్తున్న ఎరువులు పురుగు మందుల దుకాణదారులు

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై21): డివిజన్లో వర్షాలు పడక రైతన్నలు పంటలు వేయలేక వరుణుడు కోసం ఎదురుచూపులు చూశారు.డివిజన్లో తీరా వర్షం పడటంతో రైతన్నలు ఆనందంతో పొలాలను దుక్కి దున్ని ఖరీఫ్ సీజన్లో పంటలు వేయడానికి ఎరువుల దుకాణాల్లో విత్తనాల కోసం పడిగాపులు కాయగా ఇచ్చిన విత్తనాలు నకిలీనా అసలు విత్తనాల అని తెల్చుకోలేక రైతన్నలు సతమత మవుతున్నారు.వ్యవసాయ అధికారులు ఈమధ్య తనిఖీలు చేసి నకిలీ విత్తనాలు మార్కాపురం డివిజన్లో ఎక్కువ అమ్ముతున్నారని సుమారు 17 లక్షల విలువైన నకిలీ విత్తనాలు సీజ్ చేశారు ఈ విషయం తెలుసుకున్న రైతన్నలు విత్తనాలు మంచివో నకిలీ విత్తనాలో అర్థం కాక తలలు పట్టుకుంటునారు. పురుగులు , విత్తనాల మందుల దుకాణాలపై వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించి మంచి విత్తనాలు తమకు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్, ప్రీమియర్ ఎనర్జీస్ వారి సౌజన్యంతో..




Premier Energies
Donated By:
Rotary Club of Lake District,Moinabad
&
**Premier Energies**
**Hyderabad**

- లక్షలతో బస్టాండ్ నిర్మాణానికి కంకణం..!
- భవిష్యత్తులో మరెన్నో అభివృద్ధి పనులు చేస్తాం...

- చిరంజీవి సాలూజా, వివాన సాలూజా

అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై21):సంపాదించడం గొప్ప కాదు.. సంపాదన లో ఎంతో కొంత ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలనే గుణం ఉండడం గొప్ప విషయం. అలాంటి గొప్ప మనసున్న రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్, ప్రీమియర్ ఎనర్జీస్ హైదరాబాద్ డైరెక్టర్ లు చిరంజీవి సాలూజా,వివాన సాలూజా సహకారంతో పెద్దారవీడు మండలం బీ. చెర్లోపల్లె గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ లేక నానా ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు కోరిక మేరకు ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి నిధులు అందించి వారి సేవ గుణాన్ని తెలియజేశారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకోటిరెడ్డి ఒడుదుడుకులు ఎదుర్కొని నేడు ఉన్నత స్థాయికి చేరాడు. సొంత గ్రామాన్ని మరిచిపోకుండా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తపనతో రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్, ప్రీమియర్ ఎనర్జీస్ హైదరాబాద్ డైరెక్టర్ లు చిరంజీవి సాలూజా ,వివాన సాలూజా సహాయ సహకారాలతో గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ లేకపోవడంతో దాని నిర్మాణానికి ముందుకు వచ్చారు. భవిష్యత్ లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రధానంగా నిరుపేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఉన్నారు.ఎంతో సహృదయంతో బి చెర్లోపల్లె గ్రామ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నా చిరంజీవి సాలూజా ,వివాన సాలూజా నీ గ్రామస్తులు డాక్టర్ బాలకోటిరెడ్డి వారి కుమారుడు సుధీర్ రెడ్డి అభినందించారు. చిరంజీవి సాలూజా ,వివాన సాలూజా కొన్నేళ్లుగా రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్, ప్రీమియర్ ఎనర్జీస్ హైదరాబాద్ కంపెనీని స్థాపించి వ్యాపార రంగంలో ఉన్నత స్థానానికి ఎదిగారు. అప్పటి నుంచి కంపెనీ సంపాదనలో కొంతభాగాన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. డాక్టర్ బాల కోటిరెడ్డి, వారి కుమారుడు సుధీర్ రెడ్డి అభ్యర్థన మేరకు మొదటగా బి.చెర్లోపల్లె బస్టాండ్ నిర్మాణం పనులు చేపట్టారు. ప్రధానంగా పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో వసతులతో చదువుకోవాలనే ఉద్దేశంతో శ్రమిస్తున్నారు. అందులో భాగంగా బీ చెర్లోపల్లె గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని నిర్ణయించుకున్నారు. గ్రామస్తులు రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్,ప్రీమియర్ ఎనర్జీస్ హైదరాబాద్ వారి దాతృత్వాన్ని కొనియాడు తున్నారు.గ్రామంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు అందిస్తాం అని తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్, ప్రీమియర్ ఎనర్జీస్ హైదరాబాద్ డైరెక్టర్ లు చిరంజీవి సాలూజా, వివాన సాలూజా సహకారంతో గ్రామంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టునట్లు డాక్టర్ బాలకోటిరెడ్డి, వారి కుమారుడు సుధీర్ రెడ్డి తెలిపారు. ప్రధానంగా గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు డైనింగ్ హాల్ లేకపోవడంతో పిల్లలు వరండాలో భోజనం చేస్తున్నారని చిరంజీవి సాలూజా , వివాన సాలూజా సహకారంతో త్వరలో డైనింగ్ హాల్ భవన నిర్మాణానికి శ్రీకారం చేపట్టి విద్యార్థుల సమస్య పరిష్కరిస్తామన్నారు. అంతేకాకుండా గ్రామంలో కావాల్సిన సిమెంట్ రోడ్లు, మినరల్ వాటర్ ప్లాంట్ , సోలార్ లైట్లు ఏర్పాటుకు వారి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. అంతేకాకుండా 10 రోజుల్లో గ్రామంలో కంపెనీ ప్రతినిధులు చిరంజీవి సాలూజా, వివాన సాలూజా పర్యటించి ఇంకేమైనా గ్రామానికి ఉపయోగపడే అభివృద్ధి పనులు ఉంటే వాటిని రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్, ప్రీమియర్ ఎనర్జీస్ హైదరాబాద్ వారి సహకారంతో చేపడతారని వారు తెలిపారు. ఒకవైపు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరోవైపు గ్రామంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్, ప్రీమియర్ ఎనర్జీస్ హైదరాబాద్ డైరెక్టర్ లు చిరంజీవి సాలూజావివాన సాలూజా దాతృత్వాన్ని గ్రామస్తులు అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# సైబర్ నేరాలు,మాదక ద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాల పై విద్యార్థులకు అవగాహన



అగ్ని న్యూస్,త్రిపురాంతకం (జూలై 21): మండల కేంద్రం త్రిపురాంతకం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు సోమవారం ఎస్ఐ శివ బసవరాజు విద్యార్థులకు సైబర్ నేరాలు,మాధక ద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నియమాలు,రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు.సైబర్ నేరాలు గురించి ముఖ్యంగా ఆన్లైన్ మోసాలు,సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు,హ్యాకింగ్ మొదలైన వాటి గురించి అవగాహన కల్పించారు.పాస్వర్డ్ ను సురక్షితంగా ఉంచుకోవడం, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకపోవడం, అనుమానస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండటం వంటి విషయాలపై విద్యార్థులకు సూచనలు తెలిపి,తమను తాము ఎలా రక్షించుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి, మాధక ద్రవ్యాల వ్యసనం వల్ల కలిగే నష్టాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థాపితం : 2001
శ్రీ విద్య కోచింగ్ సెంటర్
బ్రాంచ్ -1 : ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన
బ్రాంచ్ -2 : ఐడియల్ కాలేజి బజార్, మార్కాపురం
నవోదయ కోచింగ్
6 వ తరగతి ప్రవేశం కొరకు శిక్షణ ఇవ్వబడును
ఆన్‌లైన్ అప్లికేషన్ రిజిస్ట్రేషన్ చివరి తేది : 29 జులై 2025
పరీక్ష తేది : 13 డిసెంబర్ 2025
క్లాసులు ప్రారంభం
అడ్మిషన్లు జరుగుచున్నవి
హాస్టల్ వసతి కలదు
DIRECTOR : Ch.Sreedhar, M.A.,B.Ed
Cell : 94407 07022

SR INFRA
ANANDINI APARTMENTS
గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి
3BHK & 2BHK FLATS FOR SALE
Lakshmi Chennakesava Nagar,
Opp. Eswaramma Temple,
SBI Main Branch Backside, MARKAPUR.
CALL NOW
PERAM SURESH 83283 67911
RAMADUGU RAMESH 94402 48470
YELUGURI PRASAD 99859 70863

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
22 మంగళవారం , జులై 2025

## బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గ గాయం లక్ష్మీ రెడ్డి



అగ్ని న్యూస్,తర్లుపాడు (జూలై 21): తర్లుపాడు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా పని చేస్తున్న గాయం లక్ష్మీ రెడ్డి ని జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించారు. అనతి కాలంలోనే బిజెపి పార్టీ అధినాయకత్వం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించడం పై జిల్లా బిజెపి అదినాయకత్వానికి గాయం లక్ష్మిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మోడీ పరిపాలన విధి, విధానాలను ప్రజలకు చేరువ చేస్తూ నిత్యం ప్రజలతో మమేకమై బిజెపి చేపడుతున్న కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు ప్రచారం చేయడంలో ముందు ఉంటానని తెలిపారు.

# ఇరవై మంది గర్భిణీ స్త్రీలకు సీమంతం



అగ్ని న్యూస్,మార్కాపురం (జూలై 21): పట్టణం లోని ఎన్ ఎస్ నగర్ నందు వెలిసిన భగవాన్ సత్య సాయి బాబా మందిరం నందు సత్య సాయి బాబా మహిళా కమిటీ ఆధ్వర్యంలో లో 20 మంది గర్భిణీ స్త్రీ లకు శ్రీ మంత కార్యక్రమం నిర్వహించారు. చీరలు, పసుపు కుంకుమ, స్వీట్స్, పండ్లు పంచినారు. ఈ కార్యక్రమం లో జిల్లా సేవ దళ్ ఇంచార్జి గోపాలుని ప్రసన్న దేవి, మహిళా సభ్యులు సువర్చల, రాజేశ్వరి, నాగలక్ష్మి, హృదయ లక్ష్మి, యక్కలి లక్ష్మి ,అంగన్వాడీ సూపర్వైజర్ అరుణ, అంగన్వాడీ కార్యకర్తలు పద్మ, వెంకట రత్నం, నారాయణమ్మ , ఇందిర, గర్భిణీ స్త్రీలు, మహిళా భక్తులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ




అగ్ని న్యూస్, గిద్దలూరు (జూలై 21): పట్టణం లో సోమవారం బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జి కెపి నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అరాచక పాలన సాగుతోందని విమర్శించారు. తప్పుడు కేసులు పెడుతూ, పాలనా వైఫల్యాలను కప్పి పుచ్చుకుంటున్నారని దుయ్యబట్టారు. ప్రజల్లో ఇప్పటికే కూటమి ప్రభుత్వం పై వ్యతిరేకత ప్రారంభం అయింది అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ,ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి ,గిద్దలూరు ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గం లోని పలు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు, అతిథులను గజమాలతో ఘనంగా సత్కరించారు.

# నేరాల నియంత్రణకు డ్రోన్ల తో దేగ కన్ను




అగ్ని న్యూస్, ఒంగోలు (జూలై 21): డ్రోన్లతో డేగ కన్ను వేసి నేరాల నియంత్రణకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ దామోదర్ స్పష్టం చేశారు. శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తు నిర్వహణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా తదితర అవసరాల కోసం పొదిలి మండలం, కాటూరివారిపాలెం గ్రామానికి చెందిన మాకినేని వెంకట రమణయ్య, దంటు నరసింహారావు అనే వ్యక్తులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ దామోదర్ కి అత్యాధునిక సాంకేతికత కూడిన డిజెఐ ఎయిర్ 3ఎస్ డ్రోన్ కెమెరాను అందచేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్ ను పొదిలి పోలీస్ స్టేషన్ ఎస్సై వేమనకి జిల్లా ఎస్పీ అందచేశారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)